నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
మంగళవారం | ఏప్రిల్ 30, 2024 | www.navatelangana.com

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-కెరమెరి

సోమవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమత సైనిక్ దళ్ కార్యకర్తలు ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. అంబేద్కర్ సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అబుల్ కలాం, పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వచ్చే నెల రెండో తేదీన జిల్లా కేంద్రానికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు విశ్వప్రసాద్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ పక్కన గల మైదానంలో ముఖ్యమంత్రి సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో వేసవి దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి శ్యాంనాయక్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, నాయకులు బాలేష్‌గౌడ్, జక్కన్న, రూప్నర్ రమేశ్, నగొసే శంకర్, మురళీ, శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



లోక్‌సభ బరిలో 12 మంది..!

- 13మందిలో ఒకరు మాత్రమే ఉపసంహరణ
- స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు
- మరో పది రోజులు మరింత వేడెక్కనున్న ప్రచారం
- ఓటరు చైతన్యంపై ప్రజల్లో విస్తృత అవగాహన

ఆదిలాబాద్ లోక్‌సభ బరిలో నిలిచే అభ్యర్థులు ఖరారయ్యారు. తాజా ఎన్నికల్లో 12మంది అభ్యర్థులు బరిలో నిలవనున్నారు.ఇందులో ప్రధాన పార్టీలతో పాటు గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీల నుంచి 11మంది పోటీలో ఉండగా.. ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. చివరి వరకు పలువురు అభ్యర్థులు ఉపసంహరించుకుంటారని అందరూ భావించినా.. ఒక్కరు మినహా బరి నుంచి ఎవరూ వెనక్కుతగ్గలేదు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీల తరపున పలువురు తాజాగా ఎన్నికల్లో తలపడుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తుండటంతో ఎన్నికల సంఘం వారికి గుర్తులు కేటాయించింది. మే 13న పోలింగ్ జరగనుండగా.. 11వ తేదీ వరకే ప్రచారం నిర్వహించేందుకు అనుమతి ఉండనుంది. దీంతో మరో పది రోజుల పాటు పార్టీలు, అభ్యర్థుల ప్రచారం మరింత ముమ్మరం కానుంది.







నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ లోక్‌సభ సమరంలో కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ, తిరస్కరణ, ఉపసంహరణ వంటి ప్రక్రియలు పూర్తయ్యాయి. ఇక పోలింగ్ నిర్వహించడమే తరువాయిగా మారింది. ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు వారం రోజుల పాటు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టగా.. లోక్‌సభ పరిధిలో 23మంది అభ్యర్థులు 42సెట్లు దాఖలు చేశారు. ఈ నెల 26న చేపట్టిన పరిశీలన ప్రక్రియలో వివిధ కారణాలతో ఏకంగా 10మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో 13మంది నామినేషన్లకు ఆమోదం లభించగా.. సోమవారం వరకు ఉపసంహరణకు అవకాశం కల్పించగా.. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన రాథోడ్ రాజు మాత్రమే ఉపసంహరించుకున్నారు. దీంతో ఆదిలాబాద్ లోక్‌సభ బరిలో 12మంది అభ్యర్థులు బరిలో ఉండనున్నారు. ఇందులో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఉండగా వీరికి ఎన్నికల సంఘం గుర్తులను కేటాయించడంతో మంగళవారం నుంచి వాహనాల చక్కర్లు, మైకుల మోతలు మరింత హోరెత్తించనున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పల్లె, పట్టణాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారాన్ని వేడెక్కించగా.. బరిలో నిలిచిన మిగితా అభ్యర్థులు సైతం ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు.

ఓటరు చైతన్యంపై విస్తృత ప్రచారం..!

రాజకీయ పార్టీలు, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రజలకు వద్దకు వెళ్లి తమకు ఓటేయాలని కోరుతుండగా.. అధికార యంత్రాంగం మాత్రం పోలింగ్ రోజున ఓటును మాత్రం కచ్చితంగా వినియోగించుకోవాలని చెబుతోంది. స్వీప్ ద్వారా పల్లె, పట్టణాల్లో విస్తృతంగా ప్రచారం చేపడుతోంది. ఇందుకు వివిధశాఖల అధికారులు, సిబ్బంది ఇందులో భాగస్వాములవుతున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్‌శాతం తక్కువగా నమోదు కావడంతో తాజాగా ఎన్నికల్లో గతం కంటే పెంచేందుకు అధికార యంత్రాంగం విస్తృతంగా అవగాహన కల్పిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ తక్కువగా నమోదవుతున్న దృష్ట్యా యంత్రాంగం పట్టణాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు తెలుస్తోంది. మరీ ఓటర్లు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

ఎన్నికలో బరిలో నిలిచింది వీరే..!

ఆత్రం సుగుణ(కాంగ్రెస్), ఆత్రం సక్కు(బీఆర్ఎస్), గోడం నగేష్(బీజేపీ), మాలోతు శ్యాంలాల్ నాయక్(అలయన్స్ ఆఫ్ డెమెక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), మేస్రం గంగాదేవీ(డీఎస్‌పీ), గేడం సాగర్(ఇండియా ప్రజాబంధు),కొడప వామన్‌రావు(గోండ్వాన దండకారణ్యపార్టీ), నునావత్ తిరుపతి(విద్యార్థుల రాజకీయ పార్టీ), చవాన్ సుదర్శన్(అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ), మేస్రం జంగుబాపు(బీఎస్‌పీ), రాథోడ్ సుభాష్(స్వతంత్ర), భుక్యా జయవంత్‌రావు(స్వతంత్ర) అభ్యర్థులు బరిలో ఉండనున్నారు.

రుణమాఫీకి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

- మంత్రి సీతక్క
- అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తాంసి

రైతులకు రుణ మాఫీ చేయడంలో కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ అడ్రస్ అని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం భీంపూర్ మండలం అర్లి(టి), నిపాని, తాంసి మండలం కప్పర్ల, బండల్‌నాగాపూర్ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణతో కలిసి ప్రచారం నిర్వహించారు. మొదటగా అంబేద్కర్, కుమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రచారం ప్రారంభించారు. భీంపూర్ మండల కన్వీనర్ అశోక్ మండలంలోని పలు సమస్యలతో పాటు గుబిడి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బిజెపి ఎన్నికల్లో ఓట్లు దండు కోవడమే తప్ప ప్రజల కోసం పనులు చేయలేదన్నారు. కప్పర్ల నుండి కరంజి, గుబిడి గ్రామాలకు చెందిన ప్రజలు రోడ్డు సౌకర్యం లేక ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో నా కళ్లతో ఈరోజు చూశానన్నారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ ఇస్తే ఈ రోడ్డు త్వరలో పూర్తి చేసి చూపిస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భీంపూర్ మండలాన్ని అభివృద్ధి చేయలేకపోయిందని, బిజెపి ప్రభుత్వం కుల రాజకీయాలు చేసి కోట్లు దండుకోవడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలి తప్ప దేవునితో రాజకీయం చేయడం తగదన్నారు. బిజెపి ప్రభుత్వం కుల రిజర్వేషన్లు తొలగించడానికి ప్రయత్నిస్తోందని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలనే ఉద్దేశంతో ఉందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అత్రం సుగుణకు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు నరేష్, తలమడుగు జడ్పిటిసి గణేష్‌రెడ్డి, మండల నాయకులు రామన్న యాదవ్, రమేష్, శ్రీధర్‌రెడ్డి, మతిన్, నారాయణ, సంతోష్ పాల్గొన్నారు.



ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎన్నికల్ వ్యయ పరిశీలకులు వివేకానంద్ రాజేంద్ర జదావర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎన్నికల ఖర్చుపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు వివేకానంద్ రాజేంద్ర జదావర్ తెలిపారు. సోమవారం ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్ సక్సేనా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఎస్పి సురేష్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా నోడల్ అధికారి భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ముగిసినందున ప్రారంభమయ్యే ప్రచార కార్యక్రమాలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పర్యవేక్షించాలని, అభ్యర్థులకు ఎన్నికల సంఘం ఖర్చు పరిమితిని నిర్ణయించిందని, ఈ క్రమంలో నిబంధనల ఉల్లంఘన కాకుండా అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా చేసే ర్యాలీలు, సభలు, సమావేశాలు, ప్రకటన, ప్రసారాలు, ఇతరత్రా ప్రచారానికి వినియోగించే ప్రతి అంశాన్ని నిర్దేశించిన ధరల పట్టిక ప్రకారం లెక్కించాలని పేర్కొన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే నగదు, మద్యం, బంగారం, కానుకలు తరలింపు నియంత్రణలో అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. బ్యాంకులలో పెద్ద మొత్తంలో జరిగే లావాదేవీలపై బ్యాంకు అధికారులు ఎప్పటికప్పుడు పైఅధికారులకు సమాచారం అందించాలని, ఆదాయ పన్ను శాఖ అధికారులు బ్యాంకులలో రూ.10లక్షలకు మించి జరిగే లావాదేవీలపై ప్రత్యేకంగా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆస్పత్రి ఎదుట బాధితుల ఆందోళన

- వైద్యుడి నిర్లక్ష్యంతో గర్భిణీ మృతి చెందిందని ఆరోపణ
- యాజమాన్యం దిగిరావడంతో ఆందోళన విరమణ

నవతెలంగాణ - కాగజ్‌నగర్

వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ గర్భంలోని శిశువుతో పాటు గర్భిణీ మృతి చెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... కాగజ్‌నగర్ పట్టణంలోని నౌగాం బస్తీకి చెందిన శ్వేతకు గత సంవత్సరం క్రితం పెంచికల్‌పేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన వినోద్‌తో వివాహం జరిగింది. శ్వేత(27) గర్భం దాల్చడంతో ప్రసవం కోసం కుటుంబీకులు పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలోగల ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఆదివారం ఉదయం గర్భంలోనే శిశువు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సత్వరమే సిజేరియన్ చేసి మృత శిశువును తొలగించాల్సి ఉండగా వైద్యులు ఆలస్యం చేశారు. సాయంత్రం సిజేరియన్ చేసి మృత శిశువును తీయగా గర్భిణీ పరిస్థితి విషమంగా మారింది. దీంతో మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించాలని వైద్యులు సూచించడంతో మార్గమధ్యంలో శ్వేత మృతి చెందింది. ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో మృతదేహంతో ఆసుపత్రి ఎదుట బాధిత కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. రాత్రి రోడ్డుపై మృతదేహంతో బైటాయించి ఆందోళనకు దిగారు. తెల్లవారుజాము 3గంటల వరకు ఆందోళన నిర్వహించగా టౌన్ సీఐ శంకరయ్య, రూరల్ సీఐ అల్లం రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. చివరకు యాజమాన్యం, కుటుంబీకులకు మధ్య చర్చలు జరిగి పరిహారం చెల్లించేందుకు ఆస్పత్రి యాజమాన్యం అంగీకరించడంతో ఆందోళన విరమించినట్టు తెలిసింది. ఈ విషయమై కాగజ్‌నగర్ పట్టణ పోలీసులను సంప్రదించగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.



ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన, మృతి చెందిన శ్వేత, శిశువు





ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్‌ను ఆదరించండి : బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను చూసి ఎంపి ఎన్నికలో ఆత్రం సుగుణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఇంద్రవెల్లి వార సంతలో ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న ఆరు పథకాలు పొందాలన్నారు. వాటికి సంబంధించిన కరపత్రాలను అందిస్తూ కాంగ్రెస్ అభ్యర్థినిని గెలిపించాలని ఓటర్లను కోరారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముఖాడే ఉత్తం, దూద్‌రామ్, మెస్రం నాగనాథ్, నాగోరావ్, ఆడే విజయ ఉన్నారు.

ఐఎన్‌టీయూసీ అధ్యక్షునికి సన్మానం



ఆసిఫాబాద్: ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా నియమితుడైన అల్లూరి లోకేష్‌ను జిల్లా కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి శ్యాంనాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం జిల్లా అధ్యక్షులు నోగోసే శంకర్, జక్కన్న, నారాయణ, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేష్, అబ్బు, బాలు పాల్గొన్నారు.

దుబాయ్‌లో గుండెపోటుతో మచ్కల్ వాసి మృతి

నవతెలంగాణ-ముధోల్

మండలంలోని మచ్కల్ గ్రామానికి చెందిన మల్లెపూల సాయన్న(37) దుబాయ్‌లో గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. ఆయనకు తానూరు మండలంలోని మహాలింగి గ్రామానికి చెందిన జ్యోతితో 2007లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పొట్టకూటికోసం తొమ్మిది సంవత్సరాల క్రితం దుబాయ్‌కి వెళ్లాడు. ఈ నెల 25న ఇండియాకు వచ్చి ఇల్లు కట్టుకోవాలని అనుకున్నాడు. అంతలోనే ఆకస్మాతుగా గుండెపోటుతో దుబాయ్‌లోనే మృతి చెందాడు. సోమవారం మచ్కల్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో అందరితో ఆత్మీయగా ఉండేవాడని గ్రామస్తులు చర్చించుకున్నారు. చిన్న పిల్లలు రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

కాంగ్రెస్ గెలుపులో లెఫ్ట్ పార్టీలు కీలకంగా వ్యవహరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇండియా కూటమి తరపున కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపులో లెఫ్ట్ పార్టీలు కీలకంగా వ్యవహరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణ శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. మే 3న నిర్వహించే సమావేశంపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పదేండ్ల కాలంలో బీజేపీ కేవలం మతోన్మాదాన్ని పెంచిందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తు కార్పొరేట్లకు అనుకూలంగా పాలన సాగించిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరముందున్నారు. ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించే బాధ్యత లెఫ్ట్ పార్టీలపై ఉందన్నారు. ఇందులో భాగంగానే మే 3న సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని, స్థలం, ముఖ్యఅథితుల వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు విలాస్, నళినిరెడ్డి, కుంటాల రాములు, అరుణ్‌కుమార్, అమేన, దేవిదాస్ పాల్గొన్నారు.

మేడే ను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కార్మికుల ఆకాంక్షలకు ప్రతీక అయిన మేడే వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల, పాలక వర్గాల దోపిడీ, దాడులు, అణిచివేతలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ, వర్గ ఐక్యతను కాపాడుతున్న శ్రామిక ప్రజలకు మే డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు, సభలు జరుపాలన్నారు. నేటి కార్మికుల దుస్థితిని, పాలక వర్గాల నియంతృత్వ పోకడలను గమనిస్తే మళ్లీ మే డే ఆవిర్భావం నాటి నిరంకుశ ధోరణులు పునరావృతమవుతున్నాయన్నారు. పాలకుల కండ్లు తెరిచేలా మేడే వేడుకలు జరపాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, బాలకిషన్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమాచారి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దూడల అశోక్, నాయకులు రాంచందర్, దర్మాయి రవి పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్విమ్మింగ్ పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రముఖ ఓక్లాయి ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం నిర్వహించిన స్విమ్మింగ్ పోటీలు ఉత్సాహకర వాతావరణంలో సాగాయి. 5 నుండి 16 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పిల్లలు పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బిన్నీ కౌర్ అహ్లువాలియా జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. విత్ ట్యూబ్, విత్ ఔట్ ట్యూబ్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. స్విమ్మింగ్ కోచ్ కొమ్ము కృష్ణ నేతృత్వంలో పోటీలు జరగగా, పాల్గొన్న పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా పోటీలలో పాల్గొన్న చిన్నారులకు పార్టీసిపేషన్ సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బిన్నీ కౌర్ అహ్లువాలియా మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయలన్న ముఖ్య ఉద్దేశంతో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక, శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. చిన్నారులను ప్రోత్సహించేందుకు పాఠశాల ద్వారా భవిష్యత్తులో మరిన్ని పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

1969 ఉద్యమకారులకు పెన్షన్ తీర్పు పట్ల హర్షం

నవతెలంగాణ - కాగజ్‌నగర్

1969 తొలి ఉద్యమకారులకు పెన్షన్, ఇతర సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు ఇటీవల తీర్పునివ్వడం పట్ల 1969 తెలంగాణా ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్త సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 82 మంది ఉద్యమకారుల తరపున విశ్రాంత ప్రొఫెసర్, అడ్వకేట్ ననుమాస స్వామి హైకోర్టులో కేసు ఫైల్ చేయగా వాదోపవాదాల తరువాత ఉద్యమకారులకు పెన్షన్, ఇతర సౌకర్యాలు కల్పించాలని తీర్పు రావడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, ఇంకా 120 మంది ఉద్యమకారుల తరపున కేసు ఫైల్ చేయనున్నట్టు తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, సిర్పూర్(టి)లో సైతం 150 మందికిపైగా జైలుకు వెళ్లిన ఉద్యమకారులున్నారని, వారు ముందుకు వస్తే నెలకు దాదాపుగా రూ.25వేల పింఛను, ఇతర సౌకర్యాలు పొందే అవకాశాలున్నాయని తెలిపారు. ఉద్యమకారులు అవకాశం సద్వినియోగం చేసుకునేందుకు ముందుకు రావాలని కోరారు.

పాఠశాలల్లో సమస్యలు లేకుండా చూడాలి

నేరడిగొండ : పాఠశాలల్లో సమస్యలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. సోమవారం మండలంలోని పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మూత్రశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేస్తోందన్నారు. పాఠశాలల్లో ఏ సమస్యలున్నా పరిష్కరించుకోవడానికి, సమస్యలు తలెత్తకుండా చూసుకోవడానికి వీవో అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింద తెలిపారు. కొన్ని పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.

రోబోటిక్స్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిరంలో మూడు రోజులపాటు ఇచ్చిన రోబోటిక్స్ శిక్షణ కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్, జిల్లా సైన్స్ అధికారి మధుకర్ అన్నారు. శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. పరిసరాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు వైవిధ్యంగా ఆలోచించాలన్నారు. మూడు రోజుల పాటు తీసుకున్న శిక్షణ నిత్యజీవితంలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు దేవభూషణం, మంచిర్యాల విభాగ్ అకడమిక్ ఇన్‌చార్జ్ పూదరి సత్యనారాయణ, ల్యాబ్ ఇన్‌చార్జ్ దీపక్ కుమార్, ఆచార్యులు శ్రీకాంత్, పోషకులు విష్ణువర్ధన్, ప్రధానాచార్యులు గుండేటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

నార్నూర్ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా వచ్చే నెల 2న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో తలపెట్టిన సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు లోఖండే దేవ్‌రావ్ తెలిపారు. సోమవారం మండలంలోని నాగల్‌కొండ, బలాన్‌పూర్, మరప్పగూడ, గ్రామపంచాయతీలో పర్యటించి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ కరపత్రాలను విడుదల చేశారు. బహిరంగ సభకు మండలం నుంచి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొర్రల మహేందర్, అర్జున్, ఇస్రు పటేల్, జితేందర్, గోవింద్, రాము పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
మంగళవారం | ఏప్రిల్ 30, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని కురన్నపేట్‌కు చెందిన మున్నూరుకాపు యువజన సంఘం సభ్యుడైన పోలా సంతోష్ ఇటీవల అకాల మరణం చెందాడు. ఆయన కుటుంబానికి మున్నూరు కాపు యువజన సంఘం తరపున సోమవారం ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సంఘం తరపున వారి



కుటుంబ సభ్యులకు రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంట రాకేష్, ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వోద్నం నరేందర్, అనిల్, కోశాధికారి చిరంజీవి, ఇప్ప శేఖర్, సంయుక్త కార్యదర్శి జాప సందీప్, పూదరి శివ, కౌన్సిలర్లు, శ్రీధర్, ఆదుముల్ల పద్మాకర్, గుర్రం సత్యనారాయణ, దొంతుల రవి, అంగ మహేశ్, వడ్యాల నరేష్, మానూరి దాసు, సురేందర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఓటరు స్లిప్పుల పంపిణీ

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలో మే 13న జరగనున్న పోలింగ్ కోసం సోమవారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి మోబిన్‌పురలో ఓటరు స్లిప్పుల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టామని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజా స్వామ్యానికి పునాది అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, యువత పాల్గొన్నారు.



కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలి

- లోక్‌సభ ఎన్నికల్లో వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్

నవతెలంగాణ-నిర్మల్

కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలని, లోక్‌సభ ఎన్నికల్లో వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో మే ఒకటో తేదీన విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను పార్లమెంటు ఎన్నికల్లో మే 13న ఓడించాలని అన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడుదారుల పాలకవర్గాల దోపిడీ, దాడులు, అణిచివేతలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ వర్గ ఐక్యతను కాపాడుతున్న శ్రామిక ప్రజలకు సీఐటీయూ జిల్లా కమిటీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే శుభాకాంక్షలు తెలుపుతున్నదని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో ఆర్థిక అసమానతలు తీవ్ర స్థాయికి చేరాయని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు రూ.15లక్షల కోట్ల కార్పొరేట్ టాక్స్ మాఫీ చేశారని తెలిపారు. బ్యాంకులకు కార్పొరేట్ సంస్థల అప్పులను రూ.16 లక్షల కోట్ల మాఫీ చేశారని అన్నారు. పేదలను కొట్టి పెద్దలకు దోచి పెట్టారని విమర్శించారు. ముఖేష్ అంబానికి రూ.11లక్షల 60 వేల కోట్ల సంపద ఉందని అన్నారు. గౌతమ్ ఆదానికి రూ.7 లక్షల నాలుగు వేల కోట్ల సంపద ఉందని వెల్లడించారు. దేశ జనాభాలో దాదాపుగా 21.20 శాతం మందికి రోజుకి రూ.160 కన్నా తక్కువ సంపాదనతో జీవితాలు వెల్ల దీస్తున్నారని అన్నారు. మరోవైపు దేశంలో 19 కోట్ల మంది ప్రజలు ఆకలితో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలి సూచిలో 111వ స్థానంలో భారతదేశం ఉందని అన్నారు. మహిళల్లో అధిక శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని వివరించారు. మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం, కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకోవాలని, కార్మిక వర్గ ఐక్యతను మరింత బలపరుచుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో సీఐటీయూ కోశాధికారి బి.లలిత, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి శైలజ, గ్రామ పంచాయతీ జిల్లా అధ్యక్షులు నర్సయ్య, జిల్లా నాయకులు శంకర్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సుజాత, ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, తొడసం. శంబు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, సాయికిరణ్ వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ అర్బన్ నాయకులు పాల్గొన్నారు.

వందశాతం పోల్ అయ్యేలా చూడాలి

- జనరల్ అబ్జర్వర్ రాజేంద్ర విజయ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మే 13న జరిగే పోలింగ్‌లో వందశాతం ఓటింగ్ అయ్యేలా చూడాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాజేంద్ర విజయ్ అన్నారు. సోమవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా డీఆర్డీఏ కార్యాలయంలో మహిళ సంఘాలకు అవగాహన కల్పించారు. తెలంగాణ సంస్కృతిక కళాకారులు పాటల రూపంలో ఓటు హక్కు వినియోగంపై వివరించారు. అనంతరం డీఆర్డీఏ కార్యాలయం నుంచి చేపట్టిన ర్యాలీని అబ్జర్వర్ ప్రారంభించారు. అనంతరం ఎన్నికల్లో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాజేంద్ర విజయ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైందన్నారు. దేశంలో ఎన్నికలు కొనసాగుతున్నాయని, ప్రతి పౌరుడు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. స్వీప్ యాక్టివిటీస్‌లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. అయితే మహిళ సంఘాలు ఇంటింటికి వెళ్లి ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో పోలింగ్ రోజు ఉదయమే ఓటింగ్ వేసేలా చూడాలన్నారు. యంత్రాంగం కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతి కల్పించనుందన్నారు. లైన్లు పెరగకుండా ఉదయమే అధిక శాతం పోలింగ్ అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీప్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ సాయన్న, అర్బన్ తహసీల్దార్ సంపత్, డీసీపీఓ నరేష్, మహిళ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజాసంఘాల జేఏసీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నేతావత్ రాందాస్ అన్నారు. సోమవారం ప్రెస్ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో చాలా సంవత్సరాల నుంచి పరిష్కారం కానీ సమస్యలకు ప్రజలు వేధింపులకు గురవుతున్నారని అన్నారు. సాగునీరు కోసం ప్రాజెక్టులు కట్టించి సాగు చేస్తున్నా వ్యవసాయ భూములకు నీరు అందించాలని, రహదారి సమస్యలు చాలా ఉన్నాయని అన్నారు. బ్రిడ్జిలను నిర్మించి రోడ్లులకు మరమ్మతులు చేపట్టాలని అన్నారు. పోడుభూములకు వెంటనే పట్టాలు అందజేయాలని, ఉట్నూర్‌లో గిరిజన యూనివర్సిటీని మంజూరు చేయాలని, ఆదిలాబాద్ నుంచి ఉట్నూర్ మీదుగా రైల్వే లైన్ నిర్మాణం కోసం కృషి చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఒక్క పరిశ్రమని ఏర్పాటు చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల జేఏసీ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామారావు, నాయకులు ఆత్రం భీంరావు, లైవ్ ఆసిఫాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ రవీందర్, రాథోడ్ ప్రేమ్‌సింగ్ పాల్గొన్నారు.

విశ్వకర్మలను ప్రభుత్వపరంగా ఆదుకునేలా కృషి

- మంత్రి సీతక్క
- విశ్వకర్మ మరాఠి సంఘం వధూవరుల పరిచయ వేదిక



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వడ్రంగి పనులు చేస్తూ జీవనం సాగించే విశ్వకర్మ మరాఠీలకు ప్రభుత్వం పరంగా ఆదుకునేలా కృషి చేస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. సోమవారం పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాలులో విశ్వకర్మ మరాఠీ సంఘం ఆధ్వర్యంలో వధూవర పరిచయ వేదికను నిర్వహించారు. దీనికి ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణతో కలిసి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటం వద్ద పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి వధూవర పరిచయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులను సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. అంతకు ముందు సంఘ సభ్యుడు దిలిప్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహారాష్ట్రకు ఆదిలాబాద్ జిల్లా ఆనుకొని ఉండటంతో అక్కడి కులాలు ఇక్కడ ఉన్నాయన్నారు. ఓటు వేసి ప్రజాప్రతినిధులు ఎన్నుకుంటున్న ఆ కులాలకు గుర్తింపు ఇచ్చేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హైదరాబాద్‌లో గత ప్రభుత్వం ఐక్యను స్థాపించి ఆధునాత పరికరాలతో ఫర్నిచర్ తయారు చేస్తుందన్నారు. వాటి అమ్మకాలు పెరగాలని గ్రామాల్లో వడ్రంగి పనులు చేసే వారిపై దాడులు కూడా చేయించిందని, దీనిపై అసెంబ్లీలో తాను ప్రస్తవించినట్లు పేర్కొన్నారు. ఆధునిక కాలంలో కుల వృత్తిని కాపాడుకుంటు ముందుకు సాగేలా ఇలాంటి వధూవర పరిచయ వేదికలు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, బీసీ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, విశ్వకర్మ మరాఠ సంఘం అధ్యక్షుడు జన్వే సంతోష్, వెంకటి, దిలిప్, విశాల్, కౌన్సిలర్ లక్ష్మణ్, బీసీ సంఘం నాయకులు అశోక్, అంజయ్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే...

జిల్లా కేంద్రంలో విశ్వకర్మ మరాఠీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వధూవర పరిచయ వేదికకు ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొన్నారు. ముందుగా ఆయనకు స్వాగతం పలికారు. సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఆదిలాబాద్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు విశ్వకర్మలకు కృతజ్ఞతలు తెలిపారు. నరేంద్ర మోడీ విశ్వకర్మలను ఆలోచనలో పెట్టుకొని ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను ప్రారంభించారని వీటిని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో అడెల్లి ఆలయ మాజీ డైరెక్టర్ చేరిక



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్, నిర్మల్ దేవరకోట శ్రీ వేంకటేశ్వర ఆలయ మాజీ డైరెక్టర్ నిర్మల్ బంగల్‌పేట్‌కు చెందిన సుంకరి పోతన్న, నేముల శ్రీనివాస్‌లు బీఆర్ఎస్ పార్టీని వీడి నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి ఆధ్వర్యంలో సోమవారం డీసీసీ అధ్యక్షులు కుచాడి శ్రీహరిరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలో పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, కాలని వాసులు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కరాటే వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-నిర్మల్

ఝాన్సీ లక్ష్మీబాయి ఉచిత కరాటే వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్ అరవింద శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. పది సంవత్సరాల నుంచి ఇరవై సంవత్సరాల లోపు విద్యార్థినులకు ఉచిత కరాటే వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివేక్ స్కూల్‌లో ముఖ్యఅతిథిగా మేటర్నిటీ హాస్పిటల్ సివిల్ సర్జన్ డాక్టర్ రజిని ప్రారంభోత్సవానికి హాజరై మాట్లాడారు. మహిళలకు ఆత్మ రక్షణ కోసం కరాటే చాలా అవసరం అని అన్నారు. పురుషులతో పాటు మహిళలు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని వారు కోరారు. విద్యార్థినులు చదువుతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాలను కూడా మెరుగుపరుచుకోవాలని వారు సూచించారు. విద్యార్థినులు చిన్నప్పటి నుంచే మంచి పోషకాహారాన్ని తీసుకొని కరాటే లాంటి సాధనాలు చేసినప్పుడు మంచి దేహదారుడ్యాన్ని పొందుతారని వారు వెల్లడించారు. కార్యక్రమంలో షోటేకన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తేజేందర్ సింగ్ భాటియా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మహిళా సహ కార్యవాహ పంపట్వార్ అనురాధ, సోలాపూర్ రాజేశ్వర్, గంద్రత్ రమేష్ శిక్షకురాలు కిన్నెర్ల మృణాళిని విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యం

- డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు

నవతెలంగాణ-సారంగాపూర్

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యమని డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు చించోలి(బి), అడెల్లి, కౌట్ల(బి) గ్రామాల్లో లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ నాయకులు శ్రీకారం చుట్టారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని అన్నారు. ఆగష్టు 15లోపు రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షాలు మాత్రం రాజకీయంగా లబ్ధి పొందడానికి తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి పార్లమెంట్ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా ఆదివాసీ గిరిజన మహిళలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని అన్నారు. వచ్చే నెల మే 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అల్లూరి మల్లారెడ్డి, ఎంపీపీ ఆడే సవితబాయి, జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ చైర్మెన్ అట్లా పోతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు విలాస్‌రావ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజ్ మహమ్మద్, రొడ్డ మారుతి, పవార్ రాజేష్, నాగయ్య, వెంకట్‌రామ్‌రెడ్డి, పోతారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆది, బోజారెడ్డి, మసీర్, రాజన్న, సత్యపాల్‌రెడ్డి, రాథోడ్ ధన్‌సింగ్, జాదవ్ ప్రకాష్, ఆడే లక్ష్య, జాదవ్ దిలీప్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు ప్రజలకు అందించేలా కృషి చేస్తాం



నవతెలంగాణ-కుభీర్

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీలను ప్రజలకు అందించేలా కృషి చేస్తామని ముధోల్ తాలుకా మైనార్టీ సెల్ అధ్యక్షుడు జావిద్‌ఖాన్ అన్నారు. సోమవారం మండలంలోని దార్‌కుభీర్, బెల్గాం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అదే విధంగా రానున్న కొద్ది రోజుల్లో రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. దీంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి సుగుణను భారీ మెజార్టీతో గెలిపించి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శంకర్ చవాన్, మండల అధ్యక్షుడు జైరాం, తూము రాజేశ్వర్, సిద్ధం వివేకానంద, మాజీ మార్కెట్ చైర్మెన్ సంతోష్, సురేష్, మాజీ సర్పంచ్ ఆనంద్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-పెంబి

ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని. కాంగ్రెస్ మండల ప్రసిడెంట్ సప్నిల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉపాధి హామీ కూలీలకు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ తరుపున ఆత్రం సుగుణను ఎంపీ అభ్యర్థిగా భారీ మెజార్టీ గెలిపంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తులాల శంకర్ శ్యామి మహేందర్, శ్రీధర్, వెంకటేష్, రాజు, చిన్నయ్య చారి, మహేందర్ పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-జైనథ్

బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని గిమ్మ గ్రామంలో ఎంపీ అభ్యర్థి నగేష్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణ మాఫీని చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బిజేపీ పార్టీ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అంతకుముందు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మండల అధ్యక్షులు రాందాస్, నాయకులు బోయర్ విజయ్, రమేష్, అశోక్‌రెడ్డి, ముకుందరావు, సన్నీ, మోహన్, రాజు, రమేష్, వెంకన్న, పోతరాజు రమేష్, జోగు రవి పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణ మాఫీ చేస్తాం..

- మంత్రి సీతక్క
- విపక్షాలు బురదజల్లే ప్రయత్నాలు



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ-బేల

రైతు రుణమాఫీకి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని, త్వరలోనే ఏకకాలంలోనే రుణమాఫీ చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం బేల మండలంలో విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కానీ విపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలాంటి వారి మాటలు నమ్మొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకుంటామని, కడుపులో పెట్టుకుని చూసుకుంటామని స్పష్టం చేశారు. తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని ఆమె పేర్కొన్నారు. దాదాపు 84 లక్షల మందికి రైతుబంధు పడిందని, మరో నాలుగు లక్షల మందికి త్వరలోనే డబ్బులు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. దేవుడు పేరు చెప్పుకుని బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా పబ్బం గడుపుకుంటోందన్నారు. నీచమైన రాజకీయాలు చేయడం బీజేపీకే చెల్లుతుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ చేస్తుందే చెబుతుందని, అది చేసి చూపిస్తుందని అన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీల్లో ఇప్పటికే ఐదింటినీ అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుండావార్, మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, వామన్ వాంఖడే, మినక సుధాంరెడ్డి, సామ రూపేష్ రెడ్డి, ఘనశ్యామ్, జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-నార్నూర్

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జాదవ్, పార్టీ మండల కార్యదర్శి సయ్యద్ ఖాసీం అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ తరుపున గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని భీంపూర్, కొత్తపెల్లి, ఉమ్రి, మల్లంగి, మాలెపూర్ గ్రామపంచాయతీలో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో వాల్‌పోస్టర్లను అతికించారు. ముందుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీతోనే అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ ఆడే, మాజీ సర్పంచ్ విష్ణు రాథోడ్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, నాయకులు రాథోడ్ సుభాష్, కార్యకర్తలు ఉన్నారు.

ఖానాపూర్‌లో బీజేపీ ప్రచారం

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

ఖానాపూర్ మండలంలో సోమవారం బీజేపీ అభ్యర్థి గోడం నగేష్, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ జోరుగా ప్రచారాన్ని ప్రారంభించారు. మొదట బాదనకుర్తి గ్రామంలో పర్యటించిన నగేష్ సుర్జాపూర్, మస్కాపూర్, గోసంపల్లే గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిగా గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేందర్, నాయిని సంతోష్, ఆకుల శ్రీనివాస్, పరమేశ్ గౌడ్ పాల్గొన్నారు.

హర్షద్ హుస్సేన్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బెజ్జూరు



డీసీఓ అనుమతి లేకుండా పీఏసీఎస్ చైర్మన్ కుర్చీలో కూర్చున్న హర్షద్‌హుస్సేన్‌పై చర్యలు తీసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ ఓంప్రకాష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వుల ప్రకారం కలెక్టర్, డీసీఓ అనుమతితో చైర్మన్ ఉత్తర్వులతో పీఏసీఎస్ కార్యాలయంలో కూర్చోవాల్సి ఉండగా ఆదివారం సెలవు రోజున పీఏసీఎస్ చైర్మన్ కుర్చీపై హర్షద్ ఎలా కూర్చుంటారని ప్రశ్నించారు. అధికారులకు సమాచారం, అనుమతి లేకుండా కూర్చిలో కూర్చున్న హర్షద్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

విద్యుత్ లోవోల్టేజ్‌తో తప్పని తిప్పలు

నవతెలంగాణ-కౌటాల

విద్యుత్ లోవోల్టేజ్‌తో తిప్పలు తప్పడంలేదని శిర్షా గ్రామస్తులు ఆరోపించారు. మండలంలోని శిర్షా గ్రామంలో వారం రోజుల నుండి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో వారం రోజుల్లో మూడు ట్రాన్స్‌ఫార్మర్లను మార్చారని, ట్రాన్స్‌ఫార్మర్లు మార్చినప్పటికీ లోవోల్టేజీ విద్యుత్ సరఫరా రావడంతో ఫ్యాన్లు, కూలర్లు, బోరు మోటార్లు నడవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. విద్యుత్ శాఖ అధికారులకు వారం రోజుల నుండి విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని మండిపడుతున్నారు. ఎండలు పెగుతున్న నేపథ్యంలో ఉక్కపోత భరించలేకపోతున్నామన్నారు. అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమ సమస్యలను గుర్తించి ఇప్పటికైనా స్పందించి ట్రాన్స్‌పార్మర్ కెపాసిటీ పెంచి కొత్త ట్రాన్స్‌పార్మర్ పెట్టి లోవోల్టేజీ సమస్యను తీర్చాలంటున్నారు. లేనిపక్షంలో గ్రామస్తులందరం కలిసి కౌటాల సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

ఎన్నికల విధుల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

- పోలీస్ అబ్జర్వర్ రాజేష్ కుమార్ సక్సేన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పార్లమెంట్ ఎన్నికల విధుల నిర్వహణలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పార్లమెంట్ నియోజకవర్గం పోలీస్ అబ్జర్వర్ రాజేష్ కుమార్ సక్సేన ఆదేశించారు. పోలీస్ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు ఎస్పీ సురేష్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేపల్లెవాడలో ఏర్పాటు చేసిన బార్డర్ చెక్ పోస్ట్ సందర్శనతో పాటు జిల్లా కేంద్రంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ముందు రోజు ఎన్నికల రోజు, స్ట్రాంగ్ రూమ్ కేంద్రం వద్ద బందోబస్తు భద్రత పకడ్బందీగా ఉండేలా చూడాలన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనే విధంగా చూడాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి డబ్బు, మద్యం, గంజాయి, ప్రలోబాలకు గురిచేసే ఎలాంటి వస్తువులు అక్రమ రవాణా చేయకుండా చెక్ పోస్టుల నిర్వహణ చేయాలన్నారు. అనంతరం ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ పోలీసులతో కూబింగ్ ఆపరేషన్‌లు, ఏరియా డామినేషన్, ప్రాణహిత సరిహద్దు ప్రాంతం, మరియు ఫెర్రి పాయింట్స్ ప్రాంతాలలో కూంబింగ్, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని వివరించారు. సరిహద్దు రాష్ట్ర, జిల్లాల పోలీస్ అధికారుకులతో సమన్వయ సమావేశంల నిర్వహణ, గ్రామాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ, కల్వర్ట్ చెకింగ్స్, ఆకస్మిక వాహన తనిఖీలు, కళా బృందాలతో ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించే పూర్తి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డీఎస్పీలు సదయ్య, కరుణాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించండి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. సోమవారం మండలంలోని మురళీగూడ, జిల్లెడ గ్రామాల్లో ఆయన పర్యటించి బీఆర్ఎస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మాయమాటలు, నీటిమూటలతో ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్‌పై గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బెజ్జూరు జెడ్పీటీసీ పంద్రం పుష్పలత, బీఆర్ఎస్ నాయకులు బిట్టు శ్రీనివాస్, చౌదరి చిన్నయ్య శంకర్‌గౌడ్, శ్రీనివాస్, రాచకొండ కృష్ణ, కోట సతీష్, లచ్చిరాం పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించండి

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

నవతెలంగాణ-బెజ్జూర్

బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని పాపన్నపేట, ఎలుకపల్లి-బి, తలాయి గబ్బాయి తదితర గ్రామాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. పాపన్నపేట గ్రామాల నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీ నగేష్‌ని గెలిపిస్తే జోడేడ్లలాగా పని చేస్తామన్నారు. వంద రోజుల్లో సిర్పూర్ నియోజకవర్గానికి కేంద్రం ద్వారా వంద కోట్లు తెచ్చి అభివృద్ధి చేశానని తెలిపారు. నియోజకవర్గంలో కౌటాల మీదుగా రైల్వేలైన్ ఏర్పాటు చేసిందేకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. కౌటాల 33/11కేవీ సబ్‌స్టేషన్ లోవోల్టెజీ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్సీ, బీసీలకు పోడు భూముల పట్టాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. పాపన్‌పేట, తిక్కపల్లి మధ్య బ్రిడ్జి ఏర్పాటుకు ప్రతిపాదన చేస్తామన్నారు. అనంతరం ఎలుకపెల్లి గ్రామంలో చౌదరీ రవి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలకృష్ణ, నాయకులు కొండ్ర మనోహర్‌గౌడ్, భాస్కర్ రాజు, బుజాది మల్లేష్, తాళ్ల రామయ్య, జాడి దిగంబర్, కోళ్ల కిష్టయ్య శ్రావణ్ రావు పాల్గొన్నారు.

జ్వరంతో యువకుడి మృతి

నవతెలంగాణ-బెజ్జూరు

మండలంలోని ఎలుకపెల్లి గ్రామానికి చెందిన చౌదరి రవి(32) సోమవారం ఉదయం హఠత్తుగా మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు రోజుల క్రితం పని నిమిత్తం బయటకు వెళ్లిన చౌదరి రవి శనివారం రాత్రి తీవ్రంగా వాంతులు కావడంతో జ్వరం వచ్చింది. సోమవారం పరిస్థితి విషమించి ఉదయం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

నేడు కాంగ్రెస్ సమావేశం

నవతెలంగాణ-వాంకిడి

మండలంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ తెలిపారు. వచ్చే నెల రెండున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆసిఫాబాద్‌కు వస్తున్న సందర్భంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సమావేశానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పంచాయతీల ముఖ్య నాయకులు హాజరుకావాలని కోరారు.

నేడే 'పది' పరీక్షల ఫలితాలు

- తేలనున్న 6457 మంది భవితవ్యం
- ఈసారైనా ఫలితాల్లో మెరుగయ్యేనా..?



పరీక్షలు రాసి బయటకు వచ్చి విజయకేతనం చూపిస్తున్న విద్యార్థులు(ఫైల్)

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణలో పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏప్రిల్ 30న ఉదయం 11.00 గంటలకు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఈ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు కొనసాగాయి. మొట్టమొదటిసారి పబ్లిక్ పరీక్షలు రాస్తూ ఎన్నో రకాల ఒత్తిడిలను ఎదుర్కొని పరీక్షలు రాసిన పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను నేడు విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 6457 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.

నేడే పదో తరగతి పరీక్షల ఫలితాలు

మార్చి 18 నుంచి ఈనెల రెండో తారీకు వరకు నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను నేడు విడుదల చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దీనికి గాను ప్రత్యేక వెబ్సైట్‌లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు వారి హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ నమోదు చేసి ఫలితాలు తెలుసుకోవచ్చని అధికారులు వివరించారు. జిల్లాలో మొత్తం 6457 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానుండగా 6408 మంది హాజరయ్యారు. వీరి కోసం 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేడు వీరందరి భవితవ్యం తేలనుంది.

ఫలితాల్లో ఈసారైనా మెరుగయ్యేనా..?

రెండు సంవత్సరాల్లో రాష్ట్ర ఫలితాలతో పోలిస్తే జిల్లా అట్టడుగు స్థాయిలో జిల్లా నిలిచింది. 2021-22 ఫలితాల్లో 79 శాతం ఉత్తీర్ణత సాధించగా, 2022-23 ఫలితాలు 75శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 29వ స్థానం సంపాదించి చివరి నుండి మూడో స్థానంలో నిలిచింది. గతం కంటే మెరగవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ సారైనా ఫలితాలు మెరుగుపరుచుకొని ఉన్నత స్థానంలో నిలుస్తుందో లేదో వేచి చూడాలి.



తొలి పరీక్ష రోజు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ వెంకటేస్ ధోత్రే(ఫైల్)

ఫలితాల పట్ల అనుకూల వైఖరితో ఉండాలి



ఉదయ్ బాబు, జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు

పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులకు ఎటువంటి ఫలితం వచ్చిన అనుకూల వైఖరితో ఉండాలి. తల్లిదండ్రులు కూడా వారిపై ఎటువంటి ఒత్తిడి తీసుకురాకూడదు. విద్యార్థులు క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. పది పరీక్షల్లో మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం. జిల్లాలోని విద్యార్థులకు ముందస్తు శుభాకాంక్షలు.

చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- ఎన్నికల ఖర్చు పరిశీలకులు వివేకనంద రాజేంద్ర జదావర్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్‌ల ప్రక్రియ ముగిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ప్రారంభమవుతున్న తరుణంలో అధికారులు చెక్‌పోస్టుల వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఖర్చు పరిశీలకులు వివేకనంద రాజేంద్ర జదావర్ అన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రావ్‌పేట్, హుడ్కిళి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్‌రావుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్‌ల ప్రక్రియ ముగిసి ప్రచార కార్యక్రమాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు ప్లైయింగ్, స్టటిస్టికల్, వీడియో సర్వేలెన్స్ బృందాలు, వీడియో పరిశీలన, అకౌంటింగ్, కంట్రోల్‌రూం, సీడిజల్, ఎల్‌సీఎల్‌సీ ఇతరత్ర అనేక ప్రత్యేక బృందాలు, త్రిసైడింగ్, సెక్టర్ అధికారులతో పాటు ఎన్నికల నిర్వహణకు సరిపడా సిబ్బందిని నియమించి పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు పకడ్బందీగా చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న అంశాలను సీజ్ చేయాలని, సరైన ఆధారాలు లేకుండా నిబంధనలు ఉల్లంఘించి నగదు, మద్యం, బంగారం, కానుకలు తరలిస్తే వెంటనే సీజ్ చేయాలన్నారు. సరైన ఆధారాలు ఉంటే పరిశీలించి వాహనాలను అనుమతించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద జరిగే వాహనాల తనిఖీల ప్రక్రియను పూర్తిగా వీడియోగ్రాఫీ చేయాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



చెక్‌పోస్టులను పరిశీలిస్తున్న పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రాజేంద్ర

మండుతున్న ఎండలు.. కూలర్లకు పెరిగిన డిమాండ్

- వేసవితో పాటు పెళ్లిళ్ల సీజన్‌తో అమ్మకాల్లో జోరు





నవతెలంగాణ-వాంకిడి

ఏప్రిల్ నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతుండడంతో జనాలు అల్లాడుతున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఎండతో పాటు వేడిగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వారం రోజుల క్రితం అకాల వర్షాలు కురియడంతో వాతావరణంలో మార్పులు జరిగి ఉష్ణోగ్రతలు తగ్గాయి. ప్రస్తుతం 40 డిగ్రీల కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జనాలు బయటి రాకుండ ఇండ్లకే పరిమితమవుతున్నారు. దీంతో ప్రధాన రహదారులు నిర్మానుషంగా మారుతున్నాయి. ఇదే క్రమంలో ఎండల వేడి నుంచి ఉపశమనం పొందేందుకు జనాలు ఏసీ, కూలర్లతో పాటు చల్లని పాయనీలను ఆశ్రయిస్తున్నారు. ఎండాకాలం వచ్చిందంటే ముందుగా గుర్తొచ్చేది కూలర్లే. ఎండ నుండి ఉపశమనానికి, వేసవి తాపం నుండి రక్షణకు ప్రతి ఇంటిలో చల్లచల్లగా కూల్‌కూల్‌గా కూలర్లు దర్శనమిస్తుంటాయి. వేసవి కాలం ప్రారంభం కావడంతో మండలంలో కూలర్ల విక్రయాలు ఊపందుకుంటున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బానుడి ప్రతాపానికి ఉక్కపోత నుండి రక్షణ పొందేందుకు ప్రజలు కూలర్లు కొనగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో మండలంలో పలు విద్యుత్ దుకాణాల్లో ఇప్పటికే వ్యాపారస్తులు కూలర్లను అందుబాటులో ఉంచారు. వీటికి రూ.రెండు వేల నుండి రూ. ఆరు వేల వరకు ధర పలుకుతుంది. ఫైబర్, ఇనుప కూలర్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్, రెబ్బెన, మంచిర్యాలతో పాటు ప్రక్కన గల మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రాపూర్ నుండి కూడా కూలర్ల వ్యాపారస్తులు దిగుమతి చేసుకుంటున్నారు. సీజన్‌లో సుమారు ఒక్కొక్క దుకాణంలో 100 నుంచి 200లకు పైగా కూలర్లు అమ్ముడవుతుంటాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, మారుమూల గ్రామాల ప్రజలు కూలర్లు కొనుగోలు చేస్తున్నారని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. వేసవితో పాటు పెళ్లిళ్ల సీజన్ కావడంతో కూలర్లకు డిమాండ్ ఉంటుంది.

ఎండలు, పెళ్లిళ్లతో గిరాకీ పెరిగింది



నరేష్, వ్యాపారి, వాంకిడి

ఏప్రిల్ నెల చివరిలో ఎండలు, పెళ్ళిళ్లు ఎక్కువగా ఉండడంతో కూలర్ల గిరాకి పెరిగింది. మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల నుంచి ప్రజలు వీటిని కొనుగోళుచేస్తున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా మహారాష్ట్ర, హైదరాబాద్ నుంచి వేరైటిలను తీసుకువస్తున్నాం.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్సీ దండే విఠల్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

బీఆర్ఎస్ పదేండ్ల పరిపాలన కాలంలో ప్రతి సామాజిక వర్గానికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేసిందని, మాటకు కట్టుబడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని, నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారికి ఆర్థికంగా ఎదగడానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా అందించి వారిని వ్యవసాయపరంగా ఎంతో అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. వచ్చే నెల 13వ తేదీన జరగబోయే ఉమ్మడి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. అనంతరం బీఎస్పీ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. ఆయన వెంట హైమద్, షేక్‌చాంద్, కిశోర్, తరుణ్, అఫ్సర్ పాల్గొన్నారు.



సెక్టార్ అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్‌నగర్ ఆర్డీఓ కాసబోయిన సురేష్‌లతో కలిసి సెక్టార్ అధికారులు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పనిసరిగా సందర్శించాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కల్పించాల్సిన మౌలిక వసతులపై పర్యవేక్షించాలని, తాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, గర్భిణులు, దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ర్యాంపులు, వేసవి కాలం నేపథ్యంలో నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. దివ్యాంగుల కోసం వీల్‌చైర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పనిసరిగా ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషన్ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మొదటి, రెండవ ఈవీఎం రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, లోక్‌సభ ఎన్నికలకు ఈవీఎంల కమిషన్ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఈవీఎం పని తీరును పరీక్షించాలని ఆదేశించారు. ఓటరు స్లిప్పులు ఓటర్లకు అందజేసే విధంగా చూడాలని, షాడో పోలింగ్ కేంద్రాలలో కల్పించాల్సిన వసతులపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఫర్నిచర్ సరిపడా ఉండాలని, సెక్టార్ అధికారులు ఎన్నికల అధికారుల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ గడ్డపై గులాబీ జెండాను ఎగరేయాలి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి



నవతెలంగాణ-వాంకిడి

పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ గడ్డపై గులాబి జెండా ఎగరవేయాలని, ఆ దిశగా కార్యకర్తలు ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నారు. మండలంలోని గోయగావ్, మహగావ్ గ్రామాల్లో ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండలంలోని లక్ష్మీనగర్, సోనాపూర్, గోయగావ్, బంబారా తదితర గ్రామాల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు ఆత్రం సక్కును గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం కొనసాగించారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రజల కోసం పనిచేసే పార్టీ బీఆర్ఎస్ అని, అన్నివేళల అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అజయ్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ జాబిరె పెంటు, పాటగూడ మాజీ సర్పంచ్ కొట్నాక కిష్టు, జీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మౌల్కార్, మాజీ ఎంపీటీసీ వినోద్, గిరిజన సంఘం అధ్యక్షుడు రాకేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కమలాకర్, శైలేష్, సత్యనారాయణచారి, అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బెజ్జూరు

మండలంంలోని ఎలుకపెల్లి గ్రామానికి చెందిన చౌదరి రవి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బెజ్జూరులోని గోరెంటల సరోజ ఇటీవల మృతిచెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల మధ్యాహ్నం సమయంలో ఎవరు సాధ్యమైనంత వరకు బయటకు రాకుండా ఉండాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు. ఎండదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏదైనా సమస్యలుంటే వెంటనే తనకు ఫోన్ చేయాలని సూచించారు. మృతుల కుటుంబాలకు తనవంతు సాయాన్ని అందజేస్తామన్నారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు ఉమ్మరి బాలకృష్ణ, నాయకులు జాడి డిగంబర్, సామల తిరుపతి, శ్యాంసుందర్, అన్నారం తిరుపతి ఉన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-జన్నారం



అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాముక కరుణాకర్, కపాల్వార్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని రేండ్లగూడ, తపాలాపూర్ గ్రామాల్లో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేర్వేరుగా ప్రచారాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-కాసిపేట



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమక్షంలో మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో కాసిపేట, చిన్న ధర్మారం బీఆర్ఎస్ సర్పంచ్‌లు దరవత్ దేవి కొండయ్య, బుఖ్య సునీత జాకీర్, గుండ్ల పహాడ్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పెంద్రం శంకర్‌లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పుర్ర కుమార స్వామి, మైదం రమేష్, గోలేటి స్వామి, షారుక్, గుండా రాజ్ కుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ చలాన్లు చెల్లించాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

వాహనదారులు పెండింగ్ చలాన్లను చెల్లించాలని ఎస్ఐ దుబ్బాక సునీల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలపై ఉన్న చాలన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ చాలన ఉండకూడదని హెచ్చరించారు. వాహనదారులు లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పక కలిగివుండాలని సూచించారు.

అనారోగ్యంతో లెక్చరర్ మృతి

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత కొద్ది సంవత్సరాలుగా బాటని లెక్చరర్‌గా పనిచేస్తున్న సచిన్(44) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. గత సంవత్సరం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వివిధ ఆస్పత్రుల్లో వైద్యం తీసుకున్నప్పటికీ వ్యాధి నయం కాకపోవడంతో మృతి చెందినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు. విద్యార్థులతోపాటు తోటి లెక్చరర్స్‌తో కలిసి మెలిసి ఉండేవాడని తోటి లెక్చరర్స్ తెలిపారు. సచిన్ మరణ వార్త విన్న వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావుతో పాటు కళాశాల సిబ్బంది ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. సచిన్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.



మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-లక్సెట్టిపేట

కుమురంభీమ్ అసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం పిక్ల తాండా



మామిడిపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ దిలీప్(28) మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ పి చంద్రకుమార్ తెలిపారు. మతునికి గత నాలుగు నెలల క్రితం సత్యసాయి నగర్‌కు చెందిన అరుణతో వివాహం అయ్యింది. స్వగ్రామంలో మద్యం తాగి జులాయిగా తిరుగుతున్నడని తల్లి తండ్రులు అత్తగారి ఊరు అయిన లక్సెట్టిపేటలో ఏదైనా పని చేసుకోమని నెల క్రితం పంపారు. ఇక్కడ ఒక మార్బుల్ దుకాణంలో పనిచేసుకుంటూ వచ్చిన డబ్బులతో తరుచుగా మద్యం తాగుతున్నాడు. ఈ నెల 27న అతిగా మద్యం తాగి రావడంతో ఇంట్లో వాళ్ళు మందలించగా మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేపించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి చనిపోయాడు. మృతుడి తల్లి సోబాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కాకా వారసుల చూపు ఆస్తుల, కంపెనీలపైనే నా చూపు పేద ప్రజల సంక్షేమం వైపు

- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-కాసిపేట



కాక వెంకటస్వామి కుటుంబం చూపు ఆస్తుల వైపు, కంపెనీలపైనే ఉంటుందని, తన చూపు పేద ప్రజల సంక్షేమంపై, ప్రాంత అభివృద్ధిపై ఉంటుందని పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో కలసి సాయంత్రం రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమి తెలియని పిల్లవాన్ని, కంపెనీ సీఈఓని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారని వారికి ఆస్తులు, అధికార కాంక్షే ఉంటుందని పేద ప్రజల బాగోగులు పట్టవని విమర్శించారు. గడ్డం బ్రదర్స్ వినోద్, వివేకులు ఎన్ని పార్టీలు మారారో మీకు తెలుసు నని పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో దన బలంతో చేరడం జరుగుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మోసపూరిత గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఇంత వరకు ఏ ఒక్క హామీని అమలు చేయ్యలేదని, మళ్ళీ మోసపూరిత హామీలతో ఓట్లడుగుతుందని ప్రజలు మరోసారి మోసపోవద్దని కోరారు. కాంగ్రెస్ మూడు అవకాశాలు ఒకే కుటుంబానికి ఇచ్చి సామాజిక న్యాయం పాటించకుండా అన్యాయం చేసిందని ప్రజలకు ఏ సామాజిక న్యాయం చేస్తుందని విమర్శించారు. కార్మిక బిడ్డగా నాకు అవకాశమిస్తే పేద ప్రజలకు అండగా, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణరెడ్డి, కార్యదర్శి మొటూరి వేణు, ఎంపీటీసీలు రాంచందర్, లక్ష్మి, చంద్రమౌళి, నాయకులు బోయిని తిరుపతి యాదవ్, జాడి రాంచందర్, లంక లక్ష్మన్, చింతల భీమయ్య, వాసుదేవ్ పాల్గొన్నారు.

ఒడిదొడుకుల్లో ఆటోవాలా

- ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లు
- ఫ్రీ బస్ స్కీంతో దెబ్బతిన్న గిరాకీ
- ఆర్థిక ఇబ్బందుల్లో కార్మికులు



ప్యాసింజర్లు లేక అడ్డాపై నిలిచి ఉన్న ఆటోలు

నవతెలంగాణ-మంచిర్యాల

ఆర్టీసీ బస్‌లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ఆటో డ్రైవర్లకు శాపంగా మారింది. మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ఆటో డ్రైవర్ల జీవనోపాధిని దెబ్బతీసింది. బతుకు బండి ఎలా సాగుతుందని ఆలోచనల్లో పడ్డారు. ఆటో డ్రైవర్లు పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్ల తోనే సతమవుతున్న క్రమంలో ఉచిత బస్ ప్రయాణంతో బ్రతుకులు రోడ్డు మీద పడ్డాయని వాపోతున్నారు. కొందరు ఆటో కార్మికుల బదుకులు అంతంత మాత్రంగానే ఉన్న డ్రైవర్ల సంపాదన ఇపుడు మొత్తానికి లేకుండ పోయిందంటున్నారు. ఫ్రీ బస్ కావడంతో మహిళ ప్రయాణికులు ఎవరు ఆటోల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గిరాకీ తగ్గి ఆర్థిక ఇబ్బందులు

గత కొన్ని రోజుల నుండి ఆటో కార్మికుల బ్రతుకులు అద్వానంగా మారాయి. ప్రభుత్వం పెట్టిన ఉచిత బస్ ప్రయాణం ఆటో కార్మికులను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేసింది. ఒకపుడు నిత్యం రోడ్లపై రికాం లేకుండా కిరాయిలు కొడుతూ నడిపే ఆటో డ్రైవర్లు సైతం ఇప్పుడు ఆటోలను రోడ్లపై నిలిపి ప్రయాణికుల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. ఒకప్పటి లాగ స్కూల్, కాలేజ్‌లకు విద్యార్థులను తరలించే ఆటో ట్రిప్ లేదు. మహిళలు, కుటుంబ సభ్యులు అంత కలిసి సరదాగా ఎటైనా వెళ్లాలని అనుకున్నా అందరికి కలిపి ఒకటి లేదా రెండు ఆటోలు అవసరం పడేది. వారిని గమ్య స్థానానికి భద్రంగా చేర్చి వారు ఇచ్చిన కిరాయి డబ్బులతో ఆటో డ్రైవర్లు జీవనోపాధి పొందేవారు. పట్టణాలతో పాటు పల్లెల్లోనూ ప్రజలు ఆటోలకే ప్రాధాన్యం ఇచ్చేది. చిన్నపిల్లలు నుంచి ముసలి వాళ్ళ వరకు ఎక్కువగా ఆటోలనే ఉపయోగించేవారు. కాని ఎప్పుడైతే ఈ మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్ ప్రయాణం కల్పించిందో అప్పటి నుంచి అవన్నీ బంద్ అయ్యాయి. చిన్న పనికి సైతం బస్‌లను వాడుకుంటున్నారు. మహిళలు, పిల్లలనుండి ముసలి వాళ్ళ వరకు అదే ఉచిత బస్‌లో ప్రయాణిస్తున్నారు. తప్ప ఆటోలను ఎవరు అంతగా ఉపయోగించడం లేదు. దీనితో ఆటో డ్రైవర్ల బతుకులు అద్వానంగా మారాయి. ఒక వైపు కుటుంబ పోషణ, మరో వైపు ఫైనాన్స్ కంపెనీలకు కిస్తీలు కట్టలేక ఆటో డ్రైవర్లు బ్రతుకీడిస్తున్నారు. ఇదే కొనసాగితే ఇంకా రాను రాను ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉచిత బస్ ప్రయాణంపై పునరాలోచించాలని ఆటో డ్రైవర్‌లు ప్రాధేయ పడుతున్నారు.

ఇప్పటికీ సొంత ఇల్లు లేదు

కె.నారాయణ, ఆటో డ్రైవర్, భీమారం



గత 18 సంవత్సరాల నుంచి ఆటో నడుపుతున్నాను. ఇప్పటికి సొంత ఇల్లు లేదు. గతంలో భీమారం నుండి మంచిర్యాలకు రోజుకు ఆటోతో 4 ట్రిప్ లు వేసేది. డీజిల్, అన్ని ఖర్చులు పోను రోజుకు రూ.800 నుంచి రూ.1000 వరకు మిగిలెయి. ఇపుడు రోజుకు రూ.300 వచ్చుడు గగనం అవుతుంది. ఆటోను పాయింట్ మీద పెడితే ఒక్కరు కూడా ఆటో ఎక్కుత లేరు. ఫ్రీ బస్ కావడంతో మాహిళలు అందరూ బస్ లోనే వెళ్తున్నారు. ఆటో నడుపంగ వచ్చిన పైసలు కూడబెట్టి సొంత ఇల్లు కట్టుకోవాలనుకున్న కాని ఫ్రీ బస్ ఎఫెక్ట్ కు కుటుంబాన్ని సాధుడే కష్టం అయితాంది.

వేరే పని కోసం చూస్తున్నా

సయ్యద్ యూసుఫ్, మంచిర్యాల



25 సంవత్సరాల నుండి ఆటో నడుపుతున్న. నెలకు రూ 30 వేల వరకు ఆటో నడిపి సంపాదించేది. ఆటో నడిపేనా ఇద్దరు పిల్లల్ని చదివించి పెండ్లిలు చేసిన. పెట్రోల్, డీజిల్ రేట్లే అధికంగా పెరిగినయని బాధ పడుతన్న సమయంలో ప్రభుత్వం పెట్టిన ఉచిత బస్ ప్రయాణంతో ఇంకా ఆటోను బయటకీ తీస్తాలేను. కొన్ని రోజులు గిరాకీలు రాకపోతాయా అని రోడ్ల మీద ప్రయాణికుల కోసం తిరిగినప్పటికీ ఎవరు ఆటోలో ఎక్కలేదు. మహిళలు అయితే మొత్తనికి ఆటోలను మర్చిపోయిండ్లు. ఇగ తిరిగి వట్టిగా డీజిల్ దండగ అని ఆటోను బయటకు తీస్తాలేను. వేరే ఏదైనా పని చేసుకుందాం అని ఆలోచిస్తున్న.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై అవగాహన



నవతలంగాణ-మంచిర్యాల

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఐఐటి చుక్క రామయ్య నేతృత్వంలో మోడల్ ఈఏపిసిఇటీ, నీట్ -2024 పోటీ పరీక్షలపై అవగాహన కలిపించారు. సోమవారం మంచిర్యాలలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు పోటీ పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు గత 29 సంవత్సరాల నుంచి అవగాహన పరీక్షలు నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నాయకులూ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బండి సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో భయం పోయి, రాబోయే నీట్ పరీక్షలకు ఉపయోగపడే విధంగా విద్యార్థులు పోటీ పరీక్షల్లో కూడా ముందు ఉండే విధంగా ఈ పరీక్షలు ఉపయోగపడతాయని తెలిపారు . జిల్లా వ్యాప్తంగా 120మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వారి మానసిక ధైర్యం పెంపొందించుతూ వారి సృజనాత్మకతను బయటకు తీసే విధంగా అనేక కార్యక్రమలు భారత విద్యార్థి ఫెడరేషన్ చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్, నస్పూర్ మండల కమిటీ సభ్యులు ప్రణయ్, ఆకాంక్ష పాల్గొన్నారు.

ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసి శుద్ధ జలాలను కార్మికులకు అందించాలని టీబీజీకేఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, పెట్టెం లక్ష్మణ్, బండి రమేష్, పానుగంటి సత్తయ్య డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్ఓ ప్లాంట్ ద్వారా శుద్ధ జలాన్ని కేవలం నస్పూర్ కాలనీ, కృష్ణ కాలనీలో రెండు ప్లాంట్‌ల ద్వారా మాత్రమే అందిస్తున్నారని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో సుమారుగా 10,000 మంది కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, రిటైర్మెంట్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారని, వారికి ఈ రెండు ప్లాంట్ ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధ జలం సరిపోవటం లేదని అన్నారు. గతంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం శ్రీరాంపూర్ ఏరియా యాజమాన్య దృష్టికి ఐదు ప్లాంట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చెయ్యగా యాజమాన్యం టెండర్ పిలుస్తామని తెలిపి ఇప్పటివరకు ఈ ప్రక్రియ జరగటం లేదని ఆరోపించారు. అలంకారప్రాయంగా షిర్కె కాలనిలో మరొక ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కాని ఇంతవరకు దాన్ని ప్రారంభించలేదన్నారు. వెంటనే ఈ ప్లాంట్‌తో పాటు శ్రీరాంపూర్ కాలని, సీసీసీ టౌన్షిప్‌లో ప్రారంభించి వేసవి కాలం దృశ్య ప్లాంట్ల పని వేళలు ఎనిమిది గంటల నుండి 12గంటలకు వరకు పెంచాలని, అదేవిధంగా సెలవు దినాలలో కూడా ఈ ప్లాంట్లను నడపాలని వేసవికాలం దృశ్య మరిన్ని ప్లాంట్లనును ఏర్పాటు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంగా సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- మున్సిపల్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు హరికృష్ణ

నవతెలంగాణ-మంచిర్యాల



మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం గుర్తించి పేర్మినెంట్ చేయాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు సుద్దమల్ల హరికృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కార్మికులతో కలిసి 138వ మేడే దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో పని చేసే మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ ఉద్యోగులుగా చేయాలని, ప్రతి ఒక్క కార్మికుడికి రూ.30వేల వేతనం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులను పర్మినెంట్ చేసే వరకు దశల వారీగా ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శ్యామ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, రామస్వామి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపిద్దాం

నవతెలంగాణ-అదిలాబాద్ రూరల్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగ బీఆర్ఎస్ అభ్యర్థి అత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ గంద్రత్ రమేష్ కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమలను గుర్తు చేస్తూ శివగాట్, కుంబేఝరి గ్రామ ఓటర్లను ఓటు అభ్యార్థించారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కనక రమణ, దేవదాస్ పాల్గొన్నారు.

సుగుణక్కను భారీ మెజార్టీతో గెలిపిద్దాం



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ప్రజలతో మమేకమయ్యే మస్తత్వం, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న సుగుణక్కను భారీ మెజార్టీతో గెలిపిద్దామని కాంగ్రెస్ నాయకులు నలిమెల నవీన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆదిలాబాద్ రూరల్ మండలం పొచ్చెర గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగణక్క తరపున ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో హరీష్‌రెడ్డి, పోతారెడ్డి, అశోక్‌రెడ్డి, కిష్టారెడ్డి, అలల్ అశోక్, దేవన్న మహేష్‌రెడ్డి, గంగాధర్, గొల్ల మోహన్, ఆకుల రాజు పాల్గొన్నారు.

బట్టిసవర్గాం గ్రామంలో..


కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణక్కకు మద్దతుగా సోమవారం బట్టిసావర్గం గ్రామంలో ఉపాధి కూలీలకు, ఇంటింటి ప్రచారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ న్యాయ పత్ర మేనిఫెస్టో అంశాలను వివరించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో కోతలు విధిస్తూ వారిని పట్టించుకోవడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మావల మండల్ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్లా గోవర్ధన్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడసిన వెంకట్‌రెడ్డి, గణపతిరెడ్డి, కొరటి ప్రభాకర్, స్వామి, అన్నం సంటేనా, రహీమ్ ఖాన్, దామోదర్‌రెడ్డి, నాగరాజు, నానాజీ, అశోక్, శేఖర్, రవి పాల్గొన్నారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలకేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించవల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీఓ రాం ప్రసాద్ తెలిపారు. తదుపరి సమావేశం నిర్వహించె తేదీని ప్రకటిస్తాం అని పేర్కొన్నారు.

ఉపాధి హామీ కులీలకు సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-నేరడిగొండ

ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీఓ రాజ్‌వీర్ అన్నారు. సోమవారం ఆయన ఈజీఎస్ పని పద్రేశాలను పరిశీలించారు. కూలీలకు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రతలు పాటించాలని సూచించారు. ఎండ తగలకుండా సేద తీర్చుకోవడానికి టెంటు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు తాగునీటి సదుపాయం కూడా అందించాలని అన్నారు. అన్ని గ్రామాల్లో ఈజీఎస్ ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. నాలుగు గంటల పాటు పనిచేయాలని ఉదయం ఆరు గంటలకు వెళ్లి 10 గంటల సమయం తర్వాత పని ముగించుకొని వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో. పంచాయతీ సెక్రటరీ రాఘవేంద్ర, టీఏ వినోద్, ఎఫ్ఏ లతా పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం



నవతెలంగాణ-మందమర్రి

నృత్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాకారులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. నృత్య కళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధు, సీనియర్ కొరియోగ్రాఫర్ ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ ఆధునిక బ్యాలెట్ సృష్టి కర్త జీన్ జార్జ్ నొవెర్రే జన్మదినం సందర్భంగా ఏప్రిల్ 29వ తేదీని అంతర్జాతీయ నృత్య దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. తమ వంతు బాధ్యతగా సమాజాన్ని మేల్కొలిపే విధంగా కళలను ప్రదర్శించాలని కళాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కొరియోగ్రాఫర్‌లు రామగిరి అర్జున్, అడ్డూరి లక్ష్మణ్, రిధం సది, పందిన మనోహర్, రమేష్, అశ్విని, సాగర్, ప్రేమ్, స్టాలిన్, తిరుపతి, విజయ్, దినేష్, శ్రీధర్, సాయి, ప్రశాంత్, కళ్యాణ్, రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఆదిలాబాద్
మంగళవారం | ఏప్రిల్ 30, 2024 | www.navatelangana.com

చిన్నా.. ఇలా తియ్యాలి సెల్ఫీ..

నవతెలంగాణ-తాంసి

అరే చిన్నా అలా కాదురా ఇలా తీయాలి సెల్ఫీ ఫోటో అని మంత్రి సీతక్క చిన్న పిల్లలతో కలిసి సెల్ఫీ ఫోటో తీసి అందరిని ఆకట్టుకుంది. సోమవారం భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపులో భాగంగా ప్రచారంలో పాల్గొనగా, గ్రామంలోని చిన్నపిల్లలు మంత్రి సీతక్కతో సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి ఆసక్తి చూపడంతో చిన్నపిల్లల చేతిలో ఉన్న ఫోను తీసుకొని మంత్రి స్వయంగా చిన్నపిల్లలతో సెల్ఫీ ఫోటోలు దిగి పిల్లలను సంతోష పర్చింది.



తనిఖీల్లో పట్టుబడ్డ నగదును సీజ్

నవతెలంగాణ-ఖానాపూర్



మండలంలోని బాధనకుర్తి చెక్‌పోస్ట్ వద్ద సోమవారం సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదును పోలీసులు సీజ్ చేశారు. ఎస్ఎస్‌టీ టీం వాహనం తనిఖీలు నిర్వహిస్తుండగా ఏనుగుల రాములు వద్ద రూ.లక్ష, ఎండీ బసిరుద్దీన్ వద్ద రూ.59వేల 500, కేండా బక్కయ్య వద్ద రూ.90వేలు, బైరి అంజయ్య వద్ద రూ.2లక్షల 20వేలు పట్టుకున్నట్టు తెలిపారు. మొత్తం రూ.4లక్షల 69వేల 500 ఎలాంటి పత్రాలు లేకుండా నగదు ఉండటంతో సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఎస్‌టీ టీమ్ ఇన్‌చార్జి టి.బాపు, శ్రీనివాస్, పోలీసులు దివాకర్, రవి ఉన్నారు. వీరిని సీఐ సైదారావు అభినందించారు.

కాంగ్రెస్ అభ్యర్థికి విద్యార్థి సంఘాల మద్దతు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణకు తమ నుంచి పూర్తి మద్దతు ఉంటుందని విద్యార్థి యువజన సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మెస్రం భాస్కర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని గాంధీపార్క్‌లో ఉమ్మడి జిల్లా విద్యార్థి యువజన సంఘాల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు సలాం వరుణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ తనయుడు ఆత్రం సాయుధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల నాయకురాలు ఆత్రం సుగుణ నిరంతరం ఎస్టీ, ఎస్సీ, బీసీ మైనార్టీ సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. ముఖ్యంగా విద్య, ఉద్యోగ, ఉపాధి వైద్యం అవకాశాలు కల్పననే ఆమె ఆలోచనలో ఉన్నారని అన్నారు. జేఏసీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలని. ఆమె గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గేడం కేశవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు కొట్నక్ సక్కు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మడవి గణేష్, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్రం నగేష్, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఏ.నరేందర్, ఎస్వీపీ నాయకులు సృజన్, రమేష్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఉచితాల పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తోంది

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఉచిత కరెంటు, గ్యాస్, మహిళలకు రూ.2500 అంటూ కాంగ్రెస్ ఉచిత మాటలతో ప్రజలను మభ్యపెట్టిందనీ మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా జోగు రామన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులకు విద్య వైద్యంతో పాటు తాగునీరు సౌకర్యం కల్పించి జీవన మార్గదర్శకంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. సోమవారం ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి మండలంలోని ధర్మగూడ, చింఛుఘాట్, మాలే బోరిగాం, కుమురం భీం కాలనీలో పర్యటించారు. ఆదివాసీ ప్రజలను కలుస్తూ బీఆర్ఎస్ అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంద్రత్ రమేష్, బీఆర్ఎస్ నాయకులు రోకండ్ల రమేష్, సెవ్వ జగదీష్ యాదవ్, గంగయ్య యాదవ్, రమణ, పరమేశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నిర్మల్

తనిఖీ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు జాదావార్ వివేకానంద్ ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సారంగాపూర్ మండలం చించోలి(బి), సోన్ మండలం గంజాల్, నిర్మల్ మండలం కొండాపూర్‌లోని తనిఖీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీ చేసే అన్ని వాహనాలను వీడియో రికార్డింగ్ చేయాలని అన్నారు. అనుమతి పత్రాలు లేని రూ.50 వేలకు మించి నగదును సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలపై ప్రజలకు ఏవైనా ఫిర్యాదులు, సందేహాలు గాని ఉన్నట్లయితే తన మొబైల్ నెంబరు 8143876383 కు సంప్రదించవచ్చని తెలిపారు. అంతేకాకుండా ఆదిలాబాద్‌లోని పెన్‌గంగా అతిథి గృహంలో ప్రతీరోజూ ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్యలో నేరుగా కలిసి ఫిర్యాదులు సమర్పించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీల్లో నగదు పట్టివేత

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని సిరిపెల్లి చెక్ పోస్టు వద్ద సోమవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మహారాష్ట్ర హిమాయత్ సాగర్‌కు చెందిన రామచంద్ర వసంత్ స్వర్ణ గ్రామానికి వెళుతున్న వాహనాల్లో రూ.లక్ష 13వేల 500 ఎలాంటి ధృవ పత్రాలు లేకుండా తీసుకెళుతున్న నగదును పట్టుకున్నట్టు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. పట్టుకున్న నగదును నిర్మల్ కలెక్టరేట్ గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలి

- ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలుచేయాలని, నూతన బొగ్గు గనులను ప్రారంభించాలని ఏఐటీయూసీ గోలేటీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం ఖైరిగూడ ఓపెన్‌కాస్టులో 138వ మేడేను పురస్కరించుకొని పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలోతొక్కి కార్పొరేట్ల శక్తులకు దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికులకు ఇంటి స్థలం కేటాయించి సొంతింటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో కార్మికులకు ఇచ్చినట్టు సింగరేణి కార్మికులకు ఇంకమ్‌ట్యాక్స్ కంపెనీ చెల్లించాలన్నారు. సింగరేణిలో ఉన్న ఖాళీలన్నీ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు ఇవ్వాలన్నారు. డిపెండెట్లకు 30 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచాలని కోరారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరిగూడ ఫిట్ సెక్రటరీ మారం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జూపాక రాజేష్, కె.కిరణ్‌బాబు, ఉయిక చంద్రశేఖర్, దివాకర్, నాయకులు దిలీప్, అన్నం రాజ్‌కుమార్, కోటి,ఎస్ నరేష్, సుధాకర్, వీరు, గోపాల్ పాల్గొన్నారు.

138వ మేడేను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్
- మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై పోరాడుదాం
- మేడే వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ



మేడే కరపత్రాలను విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

138 మేడేను భారత కార్మికవర్గం ప్రజానీకం రైతాంగం పారిశ్రామిక కేంద్రాలలో, మండల, పట్టణ కేంద్రాల్లో పని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ పిలుపునిచ్చారు. 138వ మేడే వేడుకలకు సంబంధించి కరపత్రాలను సోమవారం పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ వెట్టి చాకిరికి అణిచివేతకు పీడనకు వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని దినం కోసం కార్మిక హక్కుల సాధన కోసం 1886లో హే మార్కెట్లో కార్మికులు చేసిన పోరాటంపై నాటి పాలకవర్గాలు దాడిచేసి అనేకమంది కార్మిక నాయకుల్ని బలితీసుకుందన్నారు. ఆ త్యాగాల ద్వారానే అనేక దేశాల్లో 8 గంటల పనిదినం అమల్లోకి వచ్చిందని తెలిపారు. కార్మికవర్గం అనేక త్యాగాల ద్వారా పోరాటాల ద్వారా కొన్ని చట్టాలను హక్కులను సాధించిందని, కానీ నేడు ఉన్న పాలకవర్గాలు ఆ హక్కులను చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. చట్టాలను కార్పొరేట్లకు యాజమాన్యాలకు చుట్టాలుగా మార్చేశామన్నారు. సమ్మె చేసే హక్కును సంఘం పెట్టుకునే హక్కును కనీస వేతనాలు అడిగే హక్కును దూరం చేసి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌ల రూపంలో తీసుకువచ్చిందన్నారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను మళ్లీ వేతన బానిసలుగా మార్చే కుట్రలు పన్నుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్లకు కారు చౌకగా కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టిందన్నారు. విద్యా వైద్య రంగాలను ధ్వంసం చేస్తూ వ్యాపారం చేసుకునే అవకాశాలను కల్పిస్తుందని, కనీస మద్దతు ధరల చట్టాన్ని చేస్తామని చెప్పి రైతాంగ పోరాట సందర్భంగా ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక, కర్షక ఐక్యతను ప్రదర్శిస్తూ, కార్మిక చట్టాల పునరుద్ధరణకై ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై 8 గంటల పని దినం పునరుద్ధరణకై మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక లోకం రైతాంగం ప్రజానీకం పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దుంపల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పెర్క దేవిదాస్, ఎస్ నవీన్ కుమార్, నాయకులు పండుగ పొచ్చన్న, సురేష్ శంకర్, రవి పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క



రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ-జైనథ్

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మండలంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పేదలకు భూములను పంచిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ హయాంలో 50ఏండ్ల కింద కట్టిన ప్రాజెక్టులకు ఇప్పుడు కట్టిన ప్రాజెక్టులు ఎంత తేడా ఉందో గమనించాలని అన్నారు. మండలాభివృద్ధిని తన భుజాలపై వేసుకుంటానని హామీ ఇచ్చారు. త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని ఆయనను ప్రధానిగా చూడాలని దేశం కోరుకుంటుందని అన్నారు. అందుకే అందరూ చేతి గుర్తుకే ఓటు వేసి ఇక్కడి ఎంపీ అభ్యర్థి ఆదివాసీ బిడ్డ ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి జరగకుంటే ప్రశ్నించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సుగుణ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో ఆదిలాబాద్ అభివృద్ధి జరగదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తేనే ఆదిలాబాద్ అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం జైనథ్‌లోని సుప్రసిద్ధ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని మంత్రి సీతక్క, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ అధ్యక్షులు అడ్డి బోజారెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, నాయకులు గడ్డం జగదీష్‌రెడ్డి, అల్లూరి అశోక్‌రెడ్డి, పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

విత్తనాలను అందుబాటులో ఉంచాలి : డీఏఓ పుల్లయ్య

- కంపెనీ ప్రతినిధులతో సమావేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వచ్చే వానాకాలంలో పత్తి పంటకు సంబంధించి రైతులకు కావాల్సిన సరిపడే విత్తనాలను అందుబాటులో ఉంచాలని, జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి.పుల్లయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పత్తి విత్తన కంపెనీ ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి కంపెనీ లైసెన్స్ కాపీని జిల్లా కార్యాలయానికి అందజేయాలన్నారు. ఆ కాపీలనీ తమ డీలర్స్ వద్ద అందుబాటులో ఉంచాలని సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పత్తి సాగు పెరిగే అవకాశం ఉందన్నారు. అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా రైతులలో డిమాండ్ ఉన్న విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి బాహుమతుల పేరుతో విత్తనాలను అంటగట్టరాదని, ఎలాంటి కృత్రిమ కొరత సృష్టించరాదని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కార్యాలయానికి అమ్మకాలు, నిల్వలపై సమాచారం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు ఎస్.రమేష్, టెక్నికల్ వ్యవసాయ అధికారి కె.శివకుమార్, ఆదిలాబాద్ అర్బన్ వ్యవసాయ అధికారి బి.రమేష్, వివిధ విత్తనాల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని బేలలోనే కొనసాగించాలి

- మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-బేల

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రానికి వచ్చిన మంత్రి సీతక్కను ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీష్‌రెడ్డి ఏబీవీపీ నాయకులతో కలిసి డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని బేల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీష్‌రెడ్డి మాట్లాడుతూ బేలలో ఉన్న పరీక్ష కేంద్రాన్ని జిల్లా కేంద్రానికి మార్చడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి అక్కడి నుంచి జిల్లా కేంద్రానికి వచ్చేందుకు 45 కిలోమీటర్ల దూరం అదనంగా ప్రయాణించాల్సి వస్తుందన్నారు. కాకతీయ యూనివర్సిటీ అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపెల్లివార్ కృష్ణ, సచిన్, పవన్‌రెడ్డి, కార్తీక్, అజయ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌పై విమర్శలు చేయడంలో నిమగ్నమైన కాంగ్రెస్

- బీఆర్ఎస్ ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాలుగు నెలల కాలంలో కేవలం మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడంలోనే నిమగ్నమైందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. సోమవారం పట్టణంలోని తిర్పెల్లి, రఫిక్ బంగార్ ప్రాంతాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ప్రజలకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ తాము పాలించిన పదేండ్లలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్న పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ నాలుగు నెలల పాలనతో ప్రజలు విసుగు చెందారని, ప్రచారంలో ఈ విషయం తమకు తెలుస్తుందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే జిల్లాకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పనులను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అజయ్, నాయకులు బాదన్ గంగన్న, పవన్ నాయక్, పండ్ల శ్రీను, యూనీస్ అక్బానీ, రాము, మహిళ నాయకురాళ్లు స్వరూప, మమత, కస్తాల ప్రేమల, పర్వీన్ పాల్గొన్నారు.



కరపత్రాలను చూపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సక్కు పార్టీ నాయకులు

పోస్టల్ సేవలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిట్‌లో భాగంగా బీకాం విద్యార్థులు సోమవారం పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉత్తం విద్యార్థులకు వివిధ రకాల స్కీమ్స్, ఖాతాల రకాలు వివిధ రకాల పోస్టల్ సేవల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చంద్రకాంత్, రవికుమార్, మీరా, గజానన్, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

లోక్ సభ ఎన్నికలకు సంబంధించి పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్ నిర్వహించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎన్నికల సాదారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజర్షిషా ఆధ్వర్యంలో ఈ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటరీ సెగ్మెంట్ల వారిగా మైక్రో అబ్జర్వర్స్ కేటాయించారు. ఆదిలాబాద్ 14, బోథ్ 30, ఆసిఫాబాద్ 24, సిర్పూర్ 16, నిర్మల్ 30, ఖానాపూర్ 49, ముథోల్ 27 మొత్తం 190 మైక్రో అబ్జర్వర్స్‌ను కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం ఈడీఎంలు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మే 31 లోగా పూర్తిచేయాలి

- కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



నవతెలంగాణ - రెబ్బెన

అమ్మ ఆదర్శ పాఠశాలలో అత్యవసర, నిర్వహణ పనులను మే 31 లోగా పూర్తిచేయాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రె అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంఈపీఎస్ ఎస్సీ కాలనీ, ఎంఈపీహెచ్ ఎడవెల్లి కాలనీలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈపీఎస్ ఎస్సీ కాలనీలో తాగునీటి వసతి సౌకర్యంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టెయిన్ లెస్కిల్ వాస్ బేసిన్, బ్యాటరీ ఆఫ్ స్టార్ట్‌ను పరిశీలించారు. ఈ నిర్మాణం వల్ల సమయం, నిధులు ఆదా అవుతాయని తెలిపారు. మరమ్మత్తులకు బడ్జెట్ మంజూరు కానప్పటికీ పాఠశాల అవసరాల దృష్ట్యా కిషన్ షెడ్డు పైకప్పు, నీటి లీకేజీ సమస్యను పరిష్కరించడానికి కెమికల్ ట్రీట్‌మెంట్‌ను చేపట్టాలని వంట గదిలో అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. పాఠశాల వాస్తవిక అవసరాలను పరిగణలోకి తీసుకొని అంచనా వ్యయాలను తయారుచేయాలని పాఠశాల అసిస్టెంట్ ఇంజనీర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, డీఆర్‌డీఓ సురేందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజన్న, జిల్లా విద్యుత్ శాఖ సెక్టోరియల్ అధికారి భరత్‌కుమార్, మండల విద్యాధికారి వెంకటేశ్వరస్వామి, నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్‌పీఆర్‌పీ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐగా రవి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐగా రవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా పని చేసిన శ్యాముల్ జాన్ విధులకు గైర్హాజరు కావడంతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆదిలాబాద్ సమీపంలోని ఘన్‌పూర్ చెక్ పోస్టులో సీఐగా విధులు నిర్వహిస్తున్న రవిని డెప్యూటేషన్‌పై కాగజ్‌నగర్‌కు బదిలీ చేశారు. దీంతో ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు.

వైన్ షాపుల్లో స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని కాగజ్‌నగర్ పట్టణంతో పాటూ మండలాల్లోని పలు వైన్ షాపుల్లో స్టేట్ టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం సోమవారం తనిఖీలు నిర్వహించింది. ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్ముతున్నారా... నకిలీ మద్యం విక్రయిస్తున్నారా..? అనే విషయాలపై తనిఖీలు చేశారు. ఈ విషయమై టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రవిని సంప్రదించగా తనిఖీల విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు.

ఎన్నికల విధులు సక్రమంగా కేటాయించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో ఆసిఫాబాద్, సిర్పూర్(టి) నియోజకవర్గాల్లో ఎన్నికల విధులను నియమావళి ప్రకారం కేటాయించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఏటుకూరి శ్రీనివాస రావు, ఆడె ప్రకాష్ లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన ప్రకారం పదవీ విరమణకు ఆరు నెలల లోపు ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులకు ఈ నియమాన్ని అమలు చేయడం లేదని, విధుల్లో లేని ఇన్ సర్వీస్‌లో వివిధ కళాశాలల్లో బీఈడీ చేస్తున్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధులను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. వారికి వెంటనే విధులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనారోగ్యం, అంగవైకల్యం ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధులను నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

ఇంగ్లీష్ భాష మీద పట్టు ఉండాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇంగ్లీష్ భాష మీద పట్టు ఉండాలని ఆదిలాబాద్ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ విభాగాధిపతి ఎస్కె ముజీబ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం అకడమిక్ యాక్టివిటీలో భాగంగా ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపన్యాసించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంగ్లీష్ భాషా ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఇంగ్లీష్ అనే అంశంపై పొడిగింపు ఉపన్యాసాన్ని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకులు ఎండి నసీర్, నవీన్, కిరణ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.